# తెలుగు పేపర్-1

**(ప్రథమ భాష)**

**సమయం : గం॥ 2.45 ని॥** **మార్కులు: 50**

**సూచనలు : 1. ప్రశ్నా పత్రంలో మూడు సెక్షన్‌లు ఉంటాయి.**

**2. ప్రశ్నాపత్రము చదువుకోవడానికి 15 ని॥లు జవాబులు రాయడానికి గం॥2.30 ని॥లు సమయం ఉంటుంది.**

**3. అన్ని ప్రశ్నలకు సమాధానాలు సమాధాన పత్రంలోనే వ్రాయాలి.**

**4. సమాధానాలు స్పష్టంగా గుండ్రంగా వ్రాయాలి.**

## సెక్షన్-1

**I. అవగాహన - ప్రతిస్పందన** **16 మా**

**అ) ఈ క్రింది పద్యాలలో ఒకదానికి ప్రతిపదార్థం వ్రాయండి.** **1×4=4 మా**

1. కరిరాజున్ బిసతంతు సంతతులచేఁ గట్టన్ విజృంభించువాఁ
దురు వజ్రంబు శిరీష పుష్పములచే నూహించు భేదింపదీ
పురచింపన్ లవణాబ్ధికిన్ మధుకణంబుంజిందుయత్నించుని
ద్ధరణిన్ మూర్ఖులఁ దెల్పునెవ్వడు సుధాధారానుకారోక్తులన్

(లేదా)

అనల జ్యోతుల నీపతివ్రతలఁ బాపాచారులైడాయు భూ
జనులెల్లన్ నిజసంపదల్ దొఱగి యస్తద్వస్తులైపోరె? వి
త్తనమే నిల్చునే? మున్నెఱుంగమె పులస్త్యబ్రహ్మసంతాన? మో
జననీ! హైందవ భూమి నీ పగిది దుశ్చారిత్రముల్ సాగునే?

**ఆ) ఈ క్రింది పద్యాలలో ఒకదానిని పాదభంగం లేకుండా పూరించి, భావాన్ని వ్రాయండి.**

**1×4=4మా**

2. దెసలను కొమ్మలొయ్య ................................
.......................................................
.......................................................
.................................... సముత్సుకాకృతిన్

(లేదా)

ఆ కంఠంబుగ నిష్ఠ ....................................
.......................................................
.......................................................
........................ శిలోంఛప్రకముల్ తాపసుల్



www.sakshieducation.com

**ఇ. క్రింది గద్యాన్ని చదివి, అడిగిన ప్రశ్నలకు సమాధానపరుచుము. 4×1=4 మా**

నాగార్జునుడనే బౌద్ధమతాచార్యుడు శాతవాహన రాజైన యజ్ఞశ్రీ శాతకర్ణికి మంచి మిత్రుడు. వీరి స్నేహబంధానికి ఆనవాళ్ళు సుహృల్లేఖ, రత్నావళి గ్రంథాలు. ఇందులో ప్రకటించిన భావాలు వారి ఆత్మీయతకు అద్దం పడతాయి. ఈయన ధరణికోటలోనూ నందికొండ ప్రాంతంలోను బౌద్ధరామాలలో నివసించేవాడు. విజయపురిలో శ్రీ పర్వత విద్యాపీఠం స్థాపించారు. దేశదేశాల విద్యార్థులు ఇక్కడకి వచ్చి విద్యార్జన చేసేవారు. ఈ విశ్వవిద్యాలయంలో 7700 మంది బౌద్ధభిక్షువులు ఉండేవారట ఇక్కడ ధర్మశాస్త్రము, రాజనీతి, సాహిత్యము వైద్యము, రసాయన, వృక్ష లోహశాస్త్రములు బోధనాంశములుగా ఉండేవి. నందికొండలో 1500 గదులు గల ఆరామాలలో ఎక్కువభాగం వివిధ శాస్త్రగ్రంథాలతో నిండి వుండేవి అని, ఆచార్య బుద్ధఘోషుడు, ఆర్యదేవుడు, ధర్మకీర్తి మొదలైన తత్త్వవేత్తలు ఇక్కడ బోధనలు చేసేవారని, క్రీ॥శ॥ 640 లో ఈ ప్రాంతాన్ని సందర్శించిన చైనా యాత్రికుడు హ్యూయన్‌త్సాంగ్ తన రచనలో తెలియజేశాడు.

3. యజ్ఞశ్రీ శాతకర్ణికి మిత్రుడైన బౌద్ధమతాచార్యుని పేరేమి?
4. శ్రీ పర్వత విద్యాపీఠంను ఎక్కడ స్థాపించారు?
5. బౌద్ధారామాలను దర్శించిన చైనాయాత్రికుడు ఎవరు?
6. ఈ విశ్వవిద్యాలయం నందలి బోధనాంశములు ఏవి?

**ఈ. క్రింది కవితను చదివి ఇచ్చిన ప్రశ్నలకు సమాధానాలు వ్రాయండి. 4×1=4 మా**

"కిలకిలలు మాని కలభాషలు నేర్చుకున్నరోజు
అలతి మాటలతో పదాలల్లుకున్న రోజు
కలమధాన్యం పండించుకున్న రోజు
కళలను పండించుకున్న రోజు
అన్నీ గొప్పరోజులే
మానవ చరిత్రలో
అన్నీ అసాధారణ పర్వదినాలే"

7. కలమధాన్యం అనగా అర్థమేమి?
8. "అసాధారణ" పదము నందు గల సమాసం పేరేమి?
9. 'అలతిమాటలు' సొంతవాక్యంగా వ్రాయండి?
10. పై కవిత రచించిన కవి ఎవరు?

## సెక్షన్-2

**II. వ్యక్తీకరణ - సృజనాత్మకత** **22 మా**

**క్రింది ప్రశ్నలకు నాలుగైదు వాక్యాలలో సమాధానాలు వ్రాయండి.** **7×2=14మా**

11. స్త్రీ సాధికారతను తెలియజెప్పె "మహిళావరణం" గ్రంథం యొక్క "పీఠిక" ప్రక్రియా పరిచయం చేయండి?
12. "అర్థములు నిత్యములు కావు యవ్వనము ఝరీవేగతుల్యము" – వీటిని గురించి నీవు ఏమి అర్థం చేసుకున్నావో వ్రాయండి?
13. అనాథ బాలల జీవితాలలో గోరంత దీపాలు వెలిగించిన రచయితను గురించి వ్రాయండి.
14. వ్యవసాయదారుల కష్టాల్ని కవి ఎలా వర్ణించాడు?
15. "అమరావతి శిల్ప కళలకు కాణాచి" అని ఎలా చెప్పగలవు?
16. "స్త్రీల సమూహం మాకు గొప్ప ప్రేరణ నిచ్చింది", ఈ సందర్భాన్ని సోదాహరణగా వివరించండి?
17. "చిత్రగ్రీవం' చదువును గూర్చి మీసొంత మాటల్లో వ్రాయండి?

**క్రింది ప్రశ్నలకు పది లేదా పన్నెండు వాక్యాలలో సమాధానాలు వ్రాయండి.** **2×4=8 మా**

18. సీతాన్వేషణ కోసం వాయు పుత్రుడైన హనుమంతుడు సముద్రాన్ని ఎలా లంఘించాడో మీ పాఠ్యాంశం ఆధారంగా తెలియజేయండి?

(లేదా)

మానవ ప్రస్థానంలో కళ, కవిత, విజ్ఞానం తోడున్నాయని వర్ణించిన కవి మాటలను నీవెలా సమర్థిస్తావు?

19. శిశువు పెంపకములో పక్షులకు, మానవులకు మధ్య వున్న సామ్యాలను మీ పాఠ్యాంశం ఆధారంగా తెలియజేయండి?

(లేదా)

సజ్జన సాంగత్యం లభించిన హిరణ్యకుడు ఎలా ధన్యుడయినాడో మీ పాఠ్యాంశం ఆధారం సొంతమాటల్లో వ్రాయండి?

## సెక్షన్-3

**III. భాషాంశాలు : (పదజాలం, వ్యాకరణాంశాలు)** **12 మా**

20. "అభినతేందు చంద్రికాంబోధియఖిలంబు
నీటనిట్టలముగ నిట్టవోడిచె" – (పద్యపాదము నందు గల అలంకారమును గుర్తించండి. లక్షణాన్ని వ్రాయండి) **1×2=2 మా**
21. క్రిందివానిలో ఒక పద్యపాదాన్ని గణ విభజన చేసి లక్ష్యలక్షణ సమాధానాన్ని వ్రాయండి. **1×4=4 మా**

"తన చూపంబుధిమీఁదఁ జాచిశ్రవణద్వంద్వంబు రిక్కించివం"

(లేదా)

'అస్తమింపగజేరినాడ హిమకరుడు'

**క్రింది సూచించిన విధము జవాబులు వ్రాయండి.** **12×1/2=6 మా**

22. రోదసి లోనికి దూసుకెళ్ళిన చంద్రయాన్–2 మనదేశాన్ని ప్రపంచ దేశాల సరస నిల్పింది. (గీతగీసిన పదానికి అర్థాన్ని గుర్తింపుము)

    అ) ప్రయోగం ఆ) ఆకాశం ఇ) ఉపగ్రహం

23. విద్యార్థులు విద్యలోని మర్మమును గ్రహించాలి. (గీతగీసిన పదానికి అర్థం వ్రాయండి)

24. తరగతి గదిలో అనుమానం కలిగితే ఉపాధ్యాయులను అడిగి సందేహం నివృత్తి చేసుకోవాలి. (పర్యాయ పదాలను గుర్తించండి)

25. దేహము నకు తగిన వ్యాయామం అవసరం – గీతగీసిన పదానికి పర్యాయ పదాలు వ్రాయండి.

    అ) జీవం, ప్రాణం ఆ) దేహం, దాహం ఇ) శరీరం, కాయం

26. "పతిని సేవించుట యే నియమంగా కలిగినది" – అను వాక్యము వ్యుత్పత్తిగా గల పదమును గుర్తించండి.

    అ) పురంధ్రి ఆ) పతివ్రత ఇ) భార్య

27. పుత్రుడు జన్మించినపుడే తండ్రికి పుత్రోత్సాహము కలుగును. – గీతగీసిన పదమునకు వ్యుత్పత్యార్థమును వ్రాయండి.

28. విజ్ఞానం పెంచుకోకపోతే భవిష్యత్తు అంధకారమవుతుంది. (గీతగీసిన పదానికి వికృతిరూపం వ్రాయండి)

29. చందురుడు వెన్నెలను కలుగుజేస్తాడు (గీతగీసిన పదానికి ప్రకృతి రూపం వ్రాయండి)

30. వ్యాసుడు, కాశీలో పట్టపగలు మండుటెండలో భిక్ష కోసం ఇల్లిల్లు తిరిగాడు (గీతగీసిన పదాన్ని విడదీసి వ్రాయండి)

31. ఎగురుతున్న పావురాలను ప్రేక్షకులు తన్మయంతో చూశారు (గీతగీసిన పదానికి సంధిపేరు వ్రాయండి)

32. బౌద్ధ భిక్షులు ప్రతిరోజు వేలాదిగా దీపాలు వెలిగించినందున ఆ ప్రాంతాన్ని దీపాలదిన్నె అన్నారు. (సమాసమును గుర్తించుము)

33. ఉన్నత చదువుతో విద్యాధికులు అనిపించుకోరు, సంస్కారం కావాలి. (పై వాక్యంలో తృతీయా తత్పురుష సమాసం గుర్తించండి)

www.sakshieducation.com